# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in








సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 179 | పేజీలు : 08 | బుధవారం | 08-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


పర్యటనలను కూడా మేమే

## నియంత్రించాలా?

**డీఎంకేపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

- 'సీఎం విజయ్ పర్యటనలను కూడా మేమే నియంత్రించాలా?'..
- సీఎం విజయ్ కరూర్ పర్యటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ డీఎంకే పిటిషన్
- సీఎం పర్యటనలపై ఆంక్షలు విధించాలని విన్నపం
- సాక్షులపై సీఎం ప్రభావం చూపుతారని డీఎంకే వాదన
- రాజకీయ ప్రత్యర్థుల వ్యాఖ్యలపై ఎలా ఆదేశాలిస్తామని కోర్టు ప్రశ్న
- కరూర్ తొక్కిసలాట కేసు నేపథ్యంలో పిటిషన్



కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

# ఒకటో తారిఖునే జీతాలు



- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు : సీఎం రేవంత్ రెడ్డి
- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు డిజిటలైజ్ చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- సమయానికి జీతాలు ఇవ్వని ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మరింత పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి : ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్

38 మందికి

# మరణశిక్ష

**గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు..**

- 11 మందికి యావజ్జీవ శిక్ష కొనసాగింపు
- 2008లో జరిగిన పేలుళ్ల ఘటన
- 56 మంది మృతి, 246 మంది గాయాలు
- బాధితులకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశం
- 49 మందిని దోషులు, 28 మందిని నిర్దోషులుగా తేల్చిన వైనం



## ఢిల్లీ హైకోర్టులో ఊరట

**టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..**



హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అవకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పందించని కవిత.. నేరుగా మంగళవారం

## సమగ్ర విచారణకు రంగం సిద్ధం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ధరణి పోర్టల్‌లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. భూ రికార్డులు, రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం విజిలెన్స్ విభాగం ద్వారా లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వెలుగులోకి వస్తున్న అక్రమాలపై ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. భూమి యజమాని వేలిముద్ర, ఓటీపీ ధ్రువీకరణ



## కేంద్రానికి కృతజ్ఞతలు

**సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు.. కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటీ సీఎం**



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం కృషి ఫలించిందని అన్నారు. మరో 40 ఏళ్ల పాటు మైనింగ్‌కు అవకాశం ఉందని పేర్కొన్నారు. 340 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీతకు అవకాశం

# మరో 2 బొగ్గు బ్లాక్‌లు




- సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన
- సింగరేణికి నైనీ కోల్ బ్లాక్
- తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు
- బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన
- నైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలు
- రూ.75వేల కోట్ల ఆదాయం అంచనా

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో

అక్రమ భూమి

## బదిలీలు జరుపుతున్నారు

- తెలంగాణలో రైతుల భూములపై భారీ కుట్ర జరుగుతోంది:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- రైతుల భూ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న ప్రవీణ్ కుమార్
- కాళేశ్వరంలో నీళ్లు ఉన్నా పొలాలకు అందకుండా చేస్తున్నారని మండిపాటు
- భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపణ



కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి

## కొండా సురేఖ ఫిర్యాదు



- కాంగ్రెస్ పార్టీలో కొండా సురేఖ వర్సెస్ కడియం శ్రీహరి
- తన శాఖ అధికారులతో తనకు సమాచారం ఇవ్వకుండా కడియం సమీక్ష నిర్వహించారన్న సురేఖ
- మంత్రిగా తన పరిధిని బేఖాతరు చేశారని మండిపాటు
- కడియంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్,డెస్క్

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. కడియం శ్రీహరిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అయిన తనకే

# మోదీ నాయకత్వానికి గుర్తింపు..

**ప్రధానికి ఇండోనేసియా అత్యున్నత పౌర పురస్కారం**

- భారత్, ఇండోనేషియా మధ్య రక్షణ, వాణిజ్యం సహా పలు రంగాల్లో కీలక ఒప్పందాలు
- ప్రధాని మోదీకి ఇండోనేషియా అత్యున్నత పౌర పురస్కారం
- 'బింటాంగ్ ఆదిపుర్ణ' ప్రదానం ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణుల విక్రయానికి కీలక రక్షణ
- ఒప్పందంపై సంతకాలు సెయిల్, క్రాకటౌ స్టీల్ మధ్య వ్యూహాత్మక జాయింట్ వెంచర్‌కు అంగీకారం



హైదరాబాద్ పల్స్,డెస్క్

భారత్, ఇండోనేషియా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చాయి. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్యం, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తృతం చేసే లక్ష్యంతో ఇరు దేశాలు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ చారిత్రక పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఇండోనేషియా తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపుర్ణ ఆఫ్ ది

### 38 మందికి

# మరణశిక్ష

మొదటి పేజీ రువాయి

2008లో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌ను వణికించిన వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు గతంలో విధించిన 38 మంది దోషులకు మరణశిక్షను సమర్థించింది. మరో 11 మందికి జీవిత ఖైదు శిక్షను ఖరారు చేసింది. ఈ పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోగా.. 246 మంది గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.1 లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ మొత్తం 2027 మార్చి 31లోపు చెల్లించాలని ఆదేశించింది. 2008 జులై 26న అహ్మదాబాద్‌లో పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లు జరిగాయి. రెండు రోజుల తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలపై నమోదైన 35 కేసులను కలిపి ఒకే విచారణగా చేపట్టారు.దర్యాప్తులో వంద మందికిపైగా నిందితులను గుర్తించగా, 78 మందిపై విచారణ జరిగింది. 2022 ఫిబ్రవరిలో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి 28 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) మాజీ నాయకుడు సఫ్దర్ నాగోరి కూడా దోషుల్లో ఒకడు. సిమికి చెందిన కొందరు సభ్యులు కలిసి ఇండియన్ ముజాహిదీన్ పేరుతో కొత్త సంస్థ ఏర్పాటు చేసి ఈ దాడులకు పాల్పడినట్లు పోలీసులు ఆరోపించారు. హత్య, హత్యాయత్నం, దేశంపై యుద్ధానికి యత్నం, దేశద్రోహం, ఉగ్రవాద కార్యకలాపాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, పేలుడు పదార్థాల చట్టం తదితర కేసుల్లో నిందితులు దోషులుగా తేలారు.ఈ కేసు విచారణ దాదాపు పదేళ్లకు పైగా సాగింది. తొమ్మిది మంది న్యాయమూర్తుల ఎదుట 1,163 మంది సాక్షులను విచారించారు. వీరిలో 26 మంది కీలక సాక్షుల వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచారు. పేలుళ్ల తర్వాత పంపిన ఈ-మెయిళ్లలో 2002 గోద్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు పేర్కొన్న విషయం కూడా విచారణలో ప్రస్తావనకు వచ్చింది.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ రువాయి

ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని గుర్తించిన సీఎం అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి**

డిజిటల్ గవర్నెన్స్?తో సమస్యకు చెక్ పెట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలన్న సీఎం అందుకోసం వివిధ విభాగాల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు.హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలని సీఎం తెలిపారు. నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమీక్షలో ఎంపీ నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, శేషాద్రి, శాంతి కుమారి, సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరో 2 బొగ్గు బ్లాక్‌లు

మొదటి పేజీ రువాయి

పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

### పర్యటనలను కూడా మేమే

# నియంత్రించాలా?

మొదటి పేజీ రువాయి

తమిళనాడు ప్రతిపక్ష పార్టీ డీఎంకేపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి విజయ్ పర్యటనలు, ప్రసంగాలపై ఆంక్షలు విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం, రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టును వేదికగా మార్చొద్దని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలతో డీఎంకే వెనక్కి తగ్గి తన పిటిషన్‌ను ఉపసంహరించుకుంది.కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో ముఖ్యమంత్రి విజయ్ జులై 10న అక్కడ పర్యటించనున్నారని డీఎంకే కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. మృతుల కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు, ఆర్థిక సాయం అందించే కార్యక్రమం దర్యాప్తులో ఉన్న సాక్షులపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాదించింది. అంతేకాదు టీవీకే నేత ఆదవ్ అర్జున చేసిన వ్యాఖ్యలపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రసంగాలు, పర్యటనలపై ఆదేశాలు ఇవ్వాలని కోరింది.అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "ముఖ్యమంత్రి ఏం చేయాలో కూడా సుప్రీంకోర్టే చెప్పాలా? ఆయన ఈ కేసులో నిందితుడు కాదు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కుపైనా ఆంక్షలు కోరుతున్నారా? రాజకీయ ప్రత్యర్థుల వ్యాఖ్యలపై ఈ కోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుంది?" అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. దీంతో డీఎంకే తన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి కోరగా కోర్టు అంగీకరించింది.గతేడాది సెప్టెంబరులో కరూర్‌లో విజయ్ ఎన్నికల ప్రచార సభ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. తొక్కిసలాటకు టీవీకే కార్యకర్తల నిర్లక్ష్యమే కారణమని డీఎంకే ఆరోపిస్తుండగా, ఇదంతా డీఎంకే రాజకీయ కుట్రేనని విజయ్, టీవీకే నేతలు ఆరోపిస్తున్నారు.

### అక్రమ భూమి

## బదిలీలు జరుపుతున్నారు

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని... మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని, రైతులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి తమ ఇష్టానికి బదలాయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ బాగా పని చేస్తుండగా, కాంగ్రెస్ వచ్చాక భూమాఫియా రాజ్యం మొదలైందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూకబ్జాలు పెరిగాయని, రైతుల ఆస్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు

మొదటి పేజీ రువాయి

కనీస సమాచారం ఇవ్వకుండా... ఆ శాఖ ఉన్నతాధికారులతో కడియం ఏకంగా అధికారిక సమీక్ష నిర్వహించారంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు పేజీల లేఖ రాస్తూ అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు.దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, కీలక నిర్ణయాలు, అధికారిక సమీక్షలన్నీ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకే వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కానీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని... దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, భూముల పరిరక్షణ వంటి అంశాలపై సమీక్ష చేశారని లేఖలో మండిపడ్డారు. అంతేకాకుండా అధికారులకు డెడ్‌లైన్లు కూడా పెట్టడం పరిపాలనా పరంగా తీవ్ర అభ్యంతరకరమని, ఇది ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని నిలువునా ఉల్లంఘించడమేనని తేల్చిచెప్పారు.రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరికి... శాఖా పరమైన నిర్ణయాలు మంత్రి ఆధ్వర్యంలోనే జరగాలనే కనీస విషయం తెలియదా అని కొండా సురేఖ నిలదీశారు. తనను పూర్తిగా పక్కనపెట్టి ఇలాంటి సమీక్షలు చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో చెడు సంప్రదాయానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయానికి కారణమవుతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని... అలాగే పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొండా సురేఖ కోరారు.

# మోదీ నాయకత్వానికి గుర్తింపు..

మొదటి పేజీ రువాయి

రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేషియా'ను ప్రదానం చేసి అరుదైన గౌరవాన్ని అందించింది.జకార్తా పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. రక్షణ రంగంలో సహకారం ఈ ఒప్పందాల్లో ప్రధానంగా నిలిచింది. సముద్ర భద్రత, భద్రతా సహకారంపై ఉన్న అవగాహన ఒప్పందాన్ని ఇరు దేశాలు పొడిగించాయి. దీనికితోడు, ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను అందించేందుకు ఒక రక్షణ కాంట్రాక్టుపై సంతకాలు జరిగాయి. అదేవిధంగా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), ఇండోనేషియాకు చెందిన రిపబ్లికోర్ప్ మధ్య గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణుల సహకారంపైనా ఒక ఒప్పందం కుదిరింది.వాణిజ్య, ఆర్థిక రంగాల్లోనూ వ్యూహాత్మక భాగస్వామ్యానికి బలమైన పునాది పడింది. ఖనిజాలు, ఉక్కు సరఫరా వ్యవస్థలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇండోనేషియాకు చెందిన పీటీ క్రాకటౌ స్టీల్ మధ్య ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్ ఏర్పాటు కానుంది. వీటితో పాటు విపత్తు నిర్వహణ, వ్యవసాయం, టెలికమ్యూనికేషన్స్, వైద్య ఉత్పత్తుల నియంత్రణ, ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపై కూడా పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.

**మోదీకి అరుదైన గౌరవం**

జకార్తాలోని అధ్యక్ష భవనంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో.. ప్రధాని మోదీకి 'బింటాంగ్ ఆదిపుర్ణ' పురస్కారాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రబోవో మాట్లాడుతూ.. "ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వాన్ని నెలకొల్పే శక్తిగా భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు, ద్వైపాక్షిక సంబంధాలను మార్చడంలో ప్రధాని మోదీ వ్యక్తిగత నాయకత్వానికి ఈ పురస్కారం ఒక గుర్తింపు. మా గణతంత్రం అందించే అత్యున్నత పురస్కారం ఇది. ఇండోనేషియా, భారత్ మధ్య ఉన్న చారిత్రక నాగరికతా బంధాలు, విడదీయరాని వ్యూహాత్మక విశ్వాసానికి ఇది నిదర్శనం" అని ప్రకటించారు.విద్యా, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించే దిశగా ఐఐఎం బెంగుళూరు, పీటీ ఇంటెలిజెన్సియా గ్రహతామా మధ్య ఒక ఎంఓయూ కుదిరింది. అలాగే, ఇండోనేషియాలోని చారిత్రక ప్రంబనన్ ఆలయ సముదాయ పరిరక్షణ, పునరుద్ధరణ కోసం ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. ఈ పరిణామాలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్రానికి కృతజ్ఞతలు

మొదటి పేజీ రువాయి

కలిగిందని చెప్పారు. తాడిచర్ల-2లో 434.14 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు.ఏడాదికి 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్లాక్‌లో జీ-9 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాక్ ద్వారా 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. దీని ద్వారా భూపాలపల్లి ప్రాంత అభివృద్ధికి భారీ ఊతం లభించినట్లు అయిందని అన్నారు. దీంతో రైలు, రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యుత్, పారిశ్రామిక రంగాలకు దీర్ఘకాలిక బొగ్గు భద్రత ఉంటుందని చెప్పారు. సింగరేణి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి ఇది బలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర బొగ్గు బ్లాకులు కూడా సింగరేణికే ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర విచారణకు రంగం సిద్ధం

మొదటి పేజీ రువాయి

లేకుండానే రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. భద్రతా వ్యవస్థలను బైపాస్ చేస్తూ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను వినియోగించి లావాదేవీలు నిర్వహించినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది.అంతేకాకుండా విదేశాల్లో ఉన్న భూ యజమానులకు తెలియకుండానే వారి పేర్లలో మార్పులు చేసిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణకు ఆదేశించనున్నట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో జరిగిన సుమారు రూ.8 లక్షల లావాదేవీలకు సంబంధించిన ఆడిట్ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ పరిశీలనలో దాదాపు 22 వేల రిజిస్ట్రేషన్లలో తేడాలు ఉన్నట్లు సమాచారం.అలాగే 'ఘోస్ట్ ఐడీలు' ఉపయోగించి లక్షల ఎకరాల భూ రికార్డులను మార్చినట్లు ఆరోపణలు రావడం మరింత సంచలనంగా మారింది. కొందరు సిస్టమ్‌లోని టైమ్ క్లాక్‌ను మార్చి పాత తేదీలతో రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సంస్థ నిర్వహించిన పరిశీలనలో ఈ అంశాలు బయటపడినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవడం, భూ రికార్డుల భద్రతను మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వం చేపట్టబోయే విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఢిల్లీ హైకోర్టులో ఊరట

మొదటి పేజీ రువాయి

ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవితకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు.మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది.


# డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా  జాతీయ రహదారిపై భారీ బైఠాయింపు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**“ఎమ్మెల్యే డౌన్ డౌన్” అంటూ**

**ప్రభుత్వ తీరుపై ఆగ్రహం**

**హైదరాబాద్ పల్స్, జులై 07, షాద్నగర్ :** సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై భారీ బైఠాయింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై విరుచుకుపడ్డారు. మరియు  ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని “డంపింగ్ యార్డ్ హటావో... సిద్దాపూర్ బచావో”, “ఎమ్మెల్యే డౌన్ డౌన్” అంటూ నినాదాలతో జాతీయ రహదారిని మార్మోగించారు.డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల డిమాండ్‌ను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.




# జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా...

# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**

**- 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలోనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయునీతో మాట్లాడడం జరిగింది. తదనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో, దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను నిర్వీర్యం చేయడం, విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గించడం వంటి చర్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి కఠిన నియంత్రణలు అమలు చేయాలనీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలనీ, పెండింగ్ లో ఉన్న 7 వేల కోట్ల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యను కాపాడుకోవడానికి, విద్యాహక్కును పరిరక్షించుకోవడానికి ప్రతీ విద్యార్థి జూలై 10న



రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగస్వామి కావాలనీ, ఈ బంద్‌ను విజయవంతం చేసి



ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు ఏఐఎస్ఎఫ్, జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో సహా అనుచరులకు

# పెద్ద ఎత్తున ముడుపులు : ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.**


**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.**

**పార్టీలకతీతంగా పాల్గొన్న బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్**

**హైదరాబాద్ పల్స్, జులై 07, షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముఖ్య కూడలి (చౌరస్తా ) లో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కు వ్యతిరేకంగా ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ధర్నా కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదని దీనివల్ల రైతులు, చుట్టూ ప్రక్క గ్రామాలు, తండాలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యేతో సహా వారి అనుచరులకు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని డంపింగ్ యార్డ్ విషయం పై నోరు మెదపడం లేదని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్దని ప్రజలు ఆందోళన చేస్తుంటే.. ఎమ్మెల్యే వచ్చి ఎట్టి పరిస్థితిలో అక్కడ డంపింగ్ యార్డ్ రాదని హామీ ఇచ్చారని, మరి ఇప్పుడు ఏమైంది అని నిలదీశారు. వెంటనే 641 జీవోను ఆపాలని లేకుంటే రాజీనామా చేయాలనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రెడ్డి లను సిద్దాపూర్ కు తీసుకొని వచ్చి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. అనంతరం బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిన్ను ఎన్నుకున్నది మంచి పనులు చేస్తావని కానీ నువ్వు ఇక్కడ చెత్త తీసుకొని వచ్చి చెత్త ఎమ్మెల్యే అయ్యావని అన్నారు. ఈ ఆందోళన ఇక్కడిదాక ఆగదని డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు కొనసాగుతుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ మా ఊరు, మా మండలం అని ఎమ్మెల్యే అన్నారని మరి ఇప్పుడు ఆ మాటలు ఎక్కడికి పోయాయాని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ మున్సిపల్




చైర్మన్ నరేందర్, కడెంపల్లి శ్రీనివాస్, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, యుగంధర్, రామకృష్ణ, దినేష్, శివా చారి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వల్లభ్ నగర్ బస్తీలో సీసీ రోడ్డు వేయాలి : కాలనీ వాసులు

**ఏడాది నుండి రోడ్డు వేయక తీవ్ర అవస్థలు**

**వల్లబ్ నగర్, జూలై 07, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సికింద్రాబాద్ సర్కిల్ -3 లోని ఓల్డ్ బోయినపల్లి 262 డివిజన్ వల్లభ నగర్ లో సుమారుగా సంవత్సరం క్రితం రోడ్డు తవ్వి డ్రైనేజ్ వేశారు.కానీ రోడ్డు వేయడం మరిచారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కానీ స్థానిక మాజీ కార్పొరేటర్ వెంటనే స్పందించాలని, సీసీ రోడ్డు వేసి బస్తీ వాసుల కష్టాలను తీర్చాలని పలువురు హైదరాబాద్ పల్స్ ప్రతినిధికీ కోరారు. వెంటనే హైదరాబాద్ పల్స్ ప్రతినిధి బస్తిలోకి వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలు మాట్లాడుతూ డ్రైనేజ్ కోసం రోడ్డును తవ్వి సంవత్సరం అయిందని సీసీ రోడ్డు మాత్రం వేయలేదని వర్ష కాలంలో వర్షాల వల్ల అనేక సమస్యలు ఏర్పడుతాయని వెంటనే రోడ్డు వేయాల్సిందిగా వేడుకుంటున్నారు. రోడ్డు మీద కంకర తెలి వాహనాలకు, నడకదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు.



# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష మహాధర్నా

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మరియు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**హైదరాబాద్ పల్స్, జూలై 07, షాద్నగర్ :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించిన అఖిలపక్ష మహాధర్నాలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్‌నగర్ డంపింగ్ యార్డును నగర శివార్లకు తరలించే ప్రక్రియ వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డు తొలగించిన తర్వాత అక్కడ మిగిలే విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి, ఆ ద్వారా లభించే నిధులను రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు వాటాలుగా పంచుకోవాలనే కుట్రలో భాగంగానే షాద్నగర్ నియోజకవర్గంలోని సిద్ధాపూర్ గ్రామంలో కొత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఈ ఆరోపణలను మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా చేస్తున్న నేపథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి, అఖిలపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని హామీ ఇప్పించాలని, అలాగే జీవో నెం. 641ను తక్షణమే రద్దు చేయించాలని డిమాండ్ చేశారు.అలా చేయని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ప్రజా ఉద్యమంగా విస్తరిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కార్యకర్తలు మరియు ప్రజలు భారిగా పాల్గొన్నారు.

# డాక్టర్ కర్నల్ బిక్షపతిని సన్మానించిన : టీఆర్పీ జిల్లా నాయకులు...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, తెలంగాణ బ్యూరో :** బీసీ హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి మాజీ సైనికుడు డాక్టర్ కర్నల్ మాచర్ల బిక్షపతి చేరికతో పార్టీకి కొండంత బలం చేకూరింది. ఈ సందర్భంగా జనగామ జిల్లాలోని టీర్పి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ... దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడాను, ఇప్పుడు నా బహుజన ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం తీన్మార్ మల్లన్నతో కలిసి ప్రజాక్షేత్రంలో పోరాడుతాను, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు, మహిళలకు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బోద రమేష్ నేత, జిల్లా నాయకులు మంద దిలీప్, ఎండి సిరాయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఏల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఏ)ల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాలపై బిఎల్‌ఏ లకు సమగ్ర అవగాహన కల్పించారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా మరో ఉద్యమ ఘట్టం

**డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మే సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**జి.ఓ. రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అంటూ నినాదాలు.**

**హైదరాబాద్ పల్స్, జులై 07, షాద్నగర్ :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో కోడిచర్ల తండా గ్రామపంచాయతీకి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామ పెద్దలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించేందుకు ర్యాలీగా బయలుదేరి, డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భావితరాల భవిష్యత్తును కాపాడేందుకు ఈ ఉద్యమం చేపట్టాం. డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు. ప్రజల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమనికి మద్దత్తు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు డాక్య నాయక్ డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్, మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, వార్డు సభ్యులు బిచ్య నాయక్, సంతోష్



నాయక్, వినోద్ నాయక్, నాయకులు జ్యోతి నాయక్, బసు నాయక్, రఘు నాయక్, మోహన్ నాయక్, మల్లేష్, లచ్య నాయక్, కుమార్ నాయక్, ప్రవీణ్ నాయక్, జె కుమార్ నాయక్, కిషన్ నాయక్, నాయకులు, యువకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైద్యం పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు....

**గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ వైద్యం పేరుతో ప్రజల వద్ద డబ్బులు కాజేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారులు నిగా పెట్టాలని అలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు మంగళవారం డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ మూడవ మహాసభలో మాజీ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి అనంతరం వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పాలక ప్రభుత్వాలు ప్రభుత్వరంగ వైద్యాన్ని మెరుగుపరచకపోవడం వల్ల అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని పాలకులు ప్రభుత్వాలు మారుతున్న వైద్యం మాత్రం మారడం లేదని జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొచ్చి ప్రజల రక్తాన్ని వైద్యం పేరుతో పీల్చుతున్నారని కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఆసుపత్రుల నిర్వహణ జరుపుతున్నారని ఇలాంటి ఆసుపత్రులకు అనుమతి ఇవ్వడంలో జిల్లా అధికారుల జోక్యం పెరుగుతుందని జిల్లా అధికారులు నిఘా పెట్టకపోవడం మూలంగా వైద్యం వ్యాపారంగా మారిపోయి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోపక్క ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగ సమస్యలపై అనేకమార్లు జిల్లా వైద్యాధికారులకు మొరపెట్టుకున్న కనీసం స్పందన లేదని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం లేక గాంధీ, ఉస్మానియా లాంటి పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ప్రమాదం మరింత తీవ్రతను బట్టి మధ్యలోనే ప్రాణాలు పోతున్న




పరిస్థితి దాపురించిందని దీనిపై జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు కనీసం దృష్టి పెట్టడం లేదని వారు విమర్శించారు వెంటనే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంపై వైద్యాధికారులు దృష్టి పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని ఆపాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మాజీ డివిజన్ అధ్యక్షులు మొరిగాడి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ, చెన్న రాజేష్, మురిగాడు పృథ్వి యాసారపు ప్రసాద్, ఎక్కలదేవి భాస్కర్, రేగుంటి ప్రశాంత్, గద్దల శివకుమార్, మొరిగాడి మహావీర్, మొరిగాడి మౌర్య, ఎర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వికెసీఎం హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న

# సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె. వెంకటేశ్వర్లు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సంస్థ చేపడుతున్న హరిత కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని వికెసీఎం నందు నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె, వెంకటేశ్వర్లు పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించేందుకు హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డైరెక్టర్ (పి అండ్ పి) వికెసీఎం వ్యూ పాయింట్ వద్ద నుంచి ప్రాజెక్టులో జరుగుతున్న ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించారు. ఉత్పత్తి, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాల అమలును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సమయానికి చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, గనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్ఱైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు తో పాటు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం బి సైదులు, వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఎస్ఓటూ జీఎం ఎం గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి , ఏ



జీఎం (ఫైనాన్స్) బీభత్స , ఏరియా ఇంజినీర్ వి రామకృష్ణ , డిజిఎం (ఐఈడి) ఎన్ యోహన్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ గోపు కుమార్ ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ ప్రసాద్ ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకే సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలి....

**పైరవీకారులకు ఇస్తే సహించేది లేదు.....**

**బీజేపీ రాజపేట బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాకల నవీన్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలంలో వ్యవసాయ అధికారుల తీరుపై స్థానిక రైతాంగం తీవ్ర ఆగ్రహం మరియు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, రాయితీలు నిజమైన సాగు రైతులకు అందడం లేదు, కేవలం పైరవీకారులకు, రాజకీయ నాయకుల అనుచరులకే కట్టబెడుతున్నారని బీజేపీ రాజపేట బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాకల నవీన్ ఆరోపించారు. ?మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.... రహస్యంగా పత్తి విత్తనాల ఎవరి కోసం పంపిణీ చేశారో రైతులకు తెలుపాలన్నారు. రాజపేట మండలానికి వచ్చిన సబ్సిడీ పత్తి విత్తనాల గురించి సాధారణ రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, వ్యవసాయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిజంగా పత్తి సాగు చేసే రైతులకు సమాచారం లేదు. అసలు



భూమి లేని వారికి, పత్తి పంట వేయని వారికి, కేవలం పైరవీకారుల ఒత్తిళ్లకు లొంగి విత్తనాలు పంపిణీ చేశారు.?ప్రజాప్రతినిధులు ఈ ప్రభుత్వ సబ్సిడీలను తమ సొంత ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులను బెదిరించిన వారికో వెనుక ఉండి నడిపించే పైరవీకారులకో కాకుండా, ఎండనక, వాననక కష్టపడే నిజమైన రైతుకే సబ్సిడీలు అందాలన్నారు. దీని పై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఇటీవల మండలంలో పంపిణీ చేసిన పత్తి విత్తనాలు ఎవరెవరికి ఇచ్చారో పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి. అర్హత లేని వారికి ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి పారదర్శకత పాటించాలన్నారు. ఇకపై ప్రభుత్వం నుండి వచ్చే ఏ సబ్సిడీ అయినా విత్తనాలు, ఎరువులు, యంత్రాలు రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ముందస్తు సమాచారం అందించి, పారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం సాగు వివరాల (పట్టదారు పాస్, క్రాప్ బుకింగ్) ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ?రాజపేట మండల వ్యవసాయ అధికారులు తమ వైఖరిని మార్చుకోకపోతే, అర్హులైన రైతులందరినీ సమీకరించి రాజపేట రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో తృటిలో తప్పిన ప్రమాదం

**ఫిట్స్ రావడంతో భవనం పై నుంచి బస్సుపై పడిన డ్రైవర్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. యాదగిరిగుట్ట బస్ డిపోకు చెందిన ఓ ఆర్టీసీ డ్రైవర్ డ్యూటీ ముగిసిన అనంతరం విశ్రాంతి కోసం బస్టాండ్ భవనం పైభాగంలో ఉండగా అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో కిందకు పడిపోయారు. అదే సమయంలో హైదరాబాద్‌కు వెళ్లే రాజధాని బస్సు ప్లాట్‌ఫారంపై నిలిచి ఉండటంతో డ్రైవర్ నేరుగా బస్సు పైకప్పుపై పడిపోయి స్పృహ తప్పారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అనంతరం అక్కడున్న సిబ్బంది, స్థానికులు వెంటనే స్పందించి డ్రైవర్‌కు ప్రాథమిక సహాయం అందించారు.

# చిట్టి రామవరం బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ చిట్టి రామవరం బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల నమోదు, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవల వివరాలను సమీక్షించారు.అనంతరం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, శిశువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, అతిసార వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, తక్షణ చికిత్స అందించాలని తెలిపారు. దవాఖానలో మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, పారిశుద్ధ్యం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ నర్సింగ్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం

**తగిన చర్యలు తీసుకోవాలని పలువురి విజ్ఞప్తి**




**ఓల్డ్ బోయినపల్లి, జూలై 07,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ఒళ్ళు బోయిన్పల్లి ప్రధాన చౌరస్తా నుండి చివరి బస్ స్టాప్ వెళ్లే దారిలో అమ్మవారి గుడికి ఎదురుగా యూసఫ్ సైకిల్ రిపేర్ షాప్ ఆనుకొని విద్యుత్ స్తంభం ఉంది గత కొన్ని సంవత్సరాల నుండి ఈ స్తంభం విద్యుత్ తీగల మరియు కేబుల్ నెట్వర్క్ తీగల వల్ల కొంత భాగం వంగి ప్రమాదకర స్థాయిగా మారింది. కావున బోయినపల్లి విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వంగిన విద్యుత్ స్థంభం స్థానంలో నూతన విద్యుత్ స్థంభం ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. అలాగే ఇలాంటి సమస్యలు ఉన్న స్థంబాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రమాదకర విద్యుత్ దీపా స్థంభం తొలగింపు

### మాజీ కార్పొరేటర్, విద్యుత్ అధికారుల సమన్వయంతో



**దుబాయ్ గేట్, జూలై 07, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సికింద్రాబాద్ సర్కిల్ -03 లో గల హస్మత్‌పేట్ 264 డివిజన్‌లోని దుబాయ్ గేట్ సమీపంలో కొన్ని రోజుల క్రితం ఈదురుగాలుల కారణంగా విద్యుత్ దీపా స్థంభాన్ని ఓ భవనానికి ఒరిగి ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి, క్రేన్ సహాయంతో ఒరిగిన విద్యుత్ దీపా స్తంభాన్ని సురక్షితంగా తొలగించి సమస్యను పరిష్కరింపజేశారు.

# డ్రైనేజీ మూతలు.. రోడ్డు ప్రమాదాలకు బాటలు

### ప్రమాదం అంచున బాటసారులు, వాహనదారులు



ఓల్డ్ బోయినపల్లి, జూలై 07,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
ఓల్డ్ బోయిన్నపల్లి చివరి బస్ స్టాప్ నుండి అలీ కాంప్లెక్స్ వెళ్లే ప్రధాన రహదారిలో డ్రైనేజీ మూతలు ప్రమాదాలకు నిలయంగా మారింది రోడ్డుపై వెళ్లే వాహనదారులకు గాని బాటసారులకు గాని తీవ్ర ఇబ్బందిగా మారుతోందని డ్రైనేజీ మూతలు విరిగిపోయి, పైకి లేచి రహదారికి అడ్డంగా మారి రాకపోకలకు ఆటంకం ఏర్పడి ప్రమాదలకు నిలయంగా నిలుస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా కోరుతున్నారు.

# రహదారులకు అడ్డంగా చెట్ల కొమ్మల వ్యర్ధాలు

### చెట్ల కొమ్మల వ్యర్థలను తరలించని మున్సిపల్ సిబ్బంది

### తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్న పలు కాలనీ వాసులు



**కళింగ ఎంక్లేవ్, జూలై 07,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ సర్కిల్ 3 లోని ఓల్డ్ బోయినపల్లి 262 డివిజన్లలో వేసవి కాలంలో మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు సమన్వయంతో వర్షకాల ముందస్తు ప్రణాళికలో భాగంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, స్థంబాల వద్ద కొమ్మలను యుద్ధ ప్రాతిపదికన తీసివేశారు. తీసి వేసిన చెట్ల కొమ్మల వ్యర్థాలను మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లపై రాకపోకలకు అడ్డుగా మారి వాహనదారులకు, నడకదారులకు ఇబ్బందిగా మారుతున్నాయని పలు కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, విద్యుత్ అధికారులు కానీ, సిబ్బంది కానీ తొలగించిన చెట్ల కొమ్మలను వ్యర్థాలను వెంటనే తరలించాలని హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# భద్రాచలం ఐటిడిఏకు కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గిరిజన గ్రామాలు

### మా గోడు తీర్చండి మహాప్రభో అంటూ ఐటీడీఏ పిఓకు వినతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మోతె పట్టినగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం ఎస్టి కాలనీ, చింతకుంట గ్రామాల ప్రజలు పడుతున్న అవస్తలు వర్ణనాతీతంగా మారాయి.శ్రీరాంపురం ఎస్టి కాలనీ నుంచి చింతకుంట గ్రామానికి గ్రావెల్ రోడ్డు లేక అక్కడి గిరిజనలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కేవలం 650 మీటర్లు మాత్రమే ఉన్న ఈ దూరాన్ని గ్రావెల్ రోడ్డువేసి వారి సమస్యను దూరం చేయాలని వేడుకుంటున్న గిరిజనులు. శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట ఈ రెండు గిరిజన గ్రామాలలో సుమారు 100 మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు నోచుకోలేని పరిస్థితులో ఉన్నారని చింతిస్తున్న తల్లిదండ్రులు ఆ రెండు గ్రామాలకు ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ఆ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని ఐటిడిఏ పిఓకు వినతిపత్రం అందజేశారు.అసలే అటవీ ప్రాంతం కరెంటు లేక వైద్య సదుపాయం లేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న ఈ గిరిజనుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. కరెంటు లేక, సోలార్ లైట్లు వెలగక, వీధి దీపాలు లేకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే ఎక్కడ నుంచి ఏ పామో, కీటకమో వచ్చి కాటేస్తే కనీస వైద్య సదుపాయం కూడా లేని పరిస్థితి... ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం అందక రోడ్డు సదుపాయం లేక డోలీల ద్వారా తీసుకొచ్చే సమయంలో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో పీఎం పథకం కింద ఎంపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు మరియు డిఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాలకు కరెంటు లైన్లు ఇవ్వడానికి 20 లో పనులు ప్రారంభించి శంకుస్థాపన చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కానీ ఆ పనిని అర్ధాంతరంగా నిలిపివేసి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారంటూ చెప్పి పూర్తిగా నిలిపివేశారు. భద్రాచలం ఐ టి డి ఎఫ్ సి ఓ చొరవ తీసుకొని అర్ధాంతరంగా నిలిచిపోయిన కరెంటు లైన్ మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆ రెండు గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఆ రెండు గ్రామాలలో సరైన త్రాగునీరు దొరకక బోరింగ్ ల ద్వారా వచ్చే సుద్ద నీరు తాగి రోగాల బారిన పడుతున్న పసిపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణులు. సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి మంచినీరు అందించి అక్కడి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతారని చేతులెత్తి మొక్కుతున్న రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు.భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ఈ రెండు గ్రామాలు ఆ కార్యాలయానికి పూతవేటు దూరంలో ఉండి కూడా సరైన సదుపాయాలు లేక విద్యా,వైద్యం త్రాగునీరు మొదలగు ప్రాథమిక అంశాలే అందక అక్కడి గిరిజనులకు శాపంగా మారిన బతుకులు ఎన్నటికీ మారుతాయో అంటూ ఆవేదన చెందుతున్నారు. ఐటీడీఏ పీవో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారి సమస్యలను చేర్చాలని కోరుకుంటున్న శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు.



# వెంకటాపూర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం....!

- **సర్పంచ్ పి. అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న పాటిల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం**
- **ముఖ్యథితులుగా పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్, కోహిర్ మున్సిపల్ చైర్మన్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, జహీరాబాద్:**
కోహిర్, మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పి. అశోక్, కోహిర్ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్నపాటిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతితులుగా జహీరాబాద్ నియోజకవర్గం ఆత్మకమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పి. అశోక్ మాట్లాడుతూ రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. రైతు భరోసనిధులు విడుదల చేసినందుకు రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లికార్జున్ పాటిల్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు



ప్రభాకర్ రెడ్డి, కవేలి కృష్ణ, చింతల్ ఘాట్ సర్పంచ్ విద్యాసాగర, దిగ్వాల్ సర్పంచ్ హైమద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్బాల్, వినోద్ రాథోడ్, అనిల్ కుమార్, విష్ణు,జగదీష్, శ్రీకాంత్, అశోక్, చిన్న, ప్రకాష్, డేవిడ్, మధుకర్ రెడ్డి,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని భావన కార్తీక ను అభినందించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీ.వి ఆనంద్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవి ఆనంద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన లో భాగంగా హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మీటింగ్ లో పాల్గొన్నారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గరిడేపల్లి రవికుమార్ కుమార్తె గరిడేపల్లి భావన కార్తీకను అభినందించారు.పాల్వంచలోని శ్రీ విద్యా స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న గరిడేపల్లి భావన కార్తీక , తెలంగాణ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఇండోర్ రైఫిల్ షూటింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతోంది. గత సంవత్సరం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న ఆమె, ఈ ఏడాది తెలంగాణ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పిస్టల్ విభాగంలో ప్రతిభ కనబర్చి సౌత్ జోన్ పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవి ఆనంద్ గారు గరిడేపల్లి భావన కార్తీకను అభినందిస్తూ, సౌత్ జోన్ పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐజి చంద్రశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




పోలీసు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిత్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొని గరిడేపల్లి భావన కార్తీకను అభినందించారు

# టియుడబ్ల్యూజే యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ

పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 07 :
తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా మహాసభ ఈనెల 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు, రుమాండ్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కు సంబంధించిన పోస్టర్లను స్థానిక జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డిలో జరిగే జిల్లా స్థాయి సమావేశాల్లో జిల్లా కమిటీలు నియమించనున్నారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే తీర్మానాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా అందరూ కలిసి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మొదటిసారి సంగారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకబోతున్నామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న పాత్రికేయులు పాల్గొని.. జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నర్రా రామారావు, సయ్యద్ సులేమాన్, కాశీపతి,పత్తి నరసింహ, ఏబీఎన్ యాదగిరి, బసవేశ్వర్,బాలు, శ్రీనివాసరెడ్డి, బీసీఎన్ శ్రీనివాస్, మాజీద్ అలీ, మడపటి శేఖర్, వివేక్, కోటేష్, శివాజీ, ప్రభాకర్ యాదవ్, సిద్దు, రాము, భీమ్ రావ్ సంజీవ, రాజు, సలీం, విజయ్ కుమార్, బండి పురుషోత్తం, శంకర్, రాము, దశరత్, సంతోష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు



## సంగారెడ్డి జిల్లా సీసీఎస్, గుమ్మడిదలల్లో

# సంయుక్త ఆపరేషన్..106 కేసుల నిందితుడు అరెస్ట్

**22.5 తులా బంగారం,**
**60 తులా వెండి స్వాధీనం**

**కోటపల్లి చంద్రి అరెస్ట్: గత 19 పూట జ్యుడీషియల్ రిమాండ్లు;**

**26 కొత్త, 80 పాత కేసులు నమోదుఇంటి దొంగతనాల హంగామాకు ఆరెడ్డి బందోబస్తు - జిల్లా ఎస్పీ అభినందన**





గుమ్మడిదల, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07 : సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి సీసీఎస్, గుమ్మడిదల పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో 106 కేసుల నిందితుడి ఎంపికలో కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్ (31)ని బొంతపల్లికి సమీపంలో అరెస్ట్ చేసి, 22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ.25,000 నగదు స్వాధీనం తీసుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఉత్తర ప్రాయాగ్యంలో 2007 నుంచి రాత్రివేళల్లో వివిధ ప్రాంతాల్లో ఇంటి తాళాలు పగులగొట్టి తొలగించే శైలి పాన స్థాయి దొంగతనాలకు పాల్పడిన నిందితుడు కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్‌ను సంగారెడ్డి సీసీఎస్ జట్టు, గుమ్మడిదల పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ.25,000 నగదు స్వాధీనం అయ్యాయి.

దర్యాప్తులో తేలిన వివరాలు:నిందితుడు ముందుగా ఒంటరి ఇళ్లు, తాళం వేసి ఉన్న అపార్ట్‌మెంట్లను గమనించి, ఇంట్లో లైట్, ఫ్యాన్, ఏసీ ఆన్‌లో ఉన్నాయా లేదో పరిశీలించి యాదృచ్ఛికంగా రాత్రి వెనుక దిశగా ప్రవేశించి దొంగతనం చేసేవాడు. వైద్యం అనంతరం వెనుక తలుపు తెరిచి పారిపోవడం. తెల్లవారుజాము వరకు పొదల్లో దాచి ఉండటం అతడి ప్రత్యేక రీతిమారు. గత ఎనిమిది నెలల్లో అతడు 26 ఇళ్లలో దొంగతనాలు జరిపినట్టు విచారణలో నిర్ధారించబడింది.

**కేసుల పరిధి:**

మియాపూర్ 7, దుండిగల్ 2, గుమ్మడిదల 3, హత్నూరా 1, పుచారం ఐటీ కారిడార్ 2, మేడిపల్లి 3, పటాన్‌చెరు 2; అదనంగా అబ్దుల్లాపూర్‌మెట్, ఐడీఏ బొల్లారం, వనస్థలిపురం, జీనోమ్ వ్యాలీ, శామీర్‌పేట్, కీసర ప్రాంతాల్లో ఒక్కో కేసు నమోదుగా ఉన్నాయి. మొత్తం 80 పాత కేసులు, 26 కొత్త కేసులు నమోదు కాగా, ఒక పిఒక్సో కేసు కూడా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నట్లు వెల్లడారు.

నిందితుడి క్రిమినల్ రికార్డు:పదిహేను సార్లు జ్యుడీషియల్ రిమాండ్లకు హాజరైన, పలుమార్ల బైల్‌పై విడుదలైన అతడు 25 కన్నా పైగా కేసుల్లో శిక్షలు అనుభవించినప్పటికీ పునరావృతంగా దొంగతనాలకు పాల్పడేవాడు. 2024లో మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి సెంట్రల్ జైలుకు పంపించగా 14 నెలల జరిమానా తర్వాత 17.10.2025 న బైల్‌పై విడుదలైన 3 రోజులకే తిరిగి చోరీలు ప్రారంభించాడు.

మాములైన ఆచరణ: కొంత బంగారం తెలుసుకున్న వ్యక్తులకు అమ్మి, మరికొన్ని తాకట్టు పెట్టి రుణ నిధులుగా ఉపయోగించి, మంచి జీవనశైలి కోసం సంపాదన చేసి వచ్చినట్లు చెబుతున్నారు.

**అరెస్ట్ కార్యాచరణలో కీలక పాత్ర పోషించిన ఆఫీసర్లు:**
సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వి. శివకుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చి. ప్రసాద్ రావు, జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రమణ రెడ్డి, సీసీఎస్ ఎస్‌ఐ కె. శ్రీకాంత్, గుమ్మడిదల ఎస్‌ఐ కె. అరుణ్ కుమార్ మరియు సహకరిస్తున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పటాన్‌చెరు ఎస్‌డీపీఓ ప్రభాకర్ పర్యవేక్షణలో బృందం సమన్వయంతో పనిచేసి ప్రశంసనీయ ఫలితాలు సాధించడం ఎస్పీ తెలిపారు.

**నిందితుని వివరాలు:**
కోటపల్లి చంద్రి (శేఖర్), వయస్సు 31, తండ్రి వెంకటయ్య, వృత్తి కారు డ్రైవర్, స్వస్థలం బోయపల్లి గేట్ (మహబూబ్‌నగర్), ప్రస్తుత నివాసి – గాగిల్లాపూర్ గ్రామం, దుండిగల్ మండలం, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా.

**కోర్టుకి తరలింపు:**
నిందితుడిని బొంతపల్లి గ్రామం కమన్ సమీపంలో అదుపులోకి తీసుకుని పరస్పర సమన్వయంతో 07.07.2026న జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## శీతలమ్మ జాతరలో భక్తి వెల్లువ.. సంప్రదాయ వేడుకల్లో తండా ప్రజల సందడి



**హైదరాబాద్ పల్స్, జూలై 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ధాన్య తండాలో మంగళవారం శీతల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో ఘనంగా నిర్వహించారు. తండా ప్రజలు శీతలమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పూజారి హర్జన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,నిర్వహించారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, రైతులకు మంచి పంటలు పండాలని, పాడి పశుసంపద వృద్ధి చెందాలని, పశువులు ఏడాది పొడవునా ఎలాంటి అంటువ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండాలని భక్తులు శీతల భవానీ తల్లిని ప్రార్థించారు. పండుగలో భాగంగా పశువులను శుభ్రంగా అలంకరించి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించగా, గ్రామ పెద్దలు శీతలమ్మ పండుగ గ్రామీణ సంస్కృతి, ఆచార సంప్రదాయాలు మరియు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు తండా ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తి, సంస్కృతి, సామాజిక సామరస్యాన్ని ప్రతిబింబించిన ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ కళ్యాణ్, బీమా, నంద, బాల్య, సుందర్, లచ్య,సామ్య, శీను, లాలా, వాచ్చు, జామ్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి ఆర్థిక అక్షరాస్యతే బలమైన పునాది :

## అడిషనల్ డీఆర్‌డీఏ సుధీర్

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, తెలంగాణ బ్యూరో : సిద్దిపేట జిల్లాలోని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ( ఫైనాన్సియల్ లీటరసీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ) ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ డీఆర్‌డీఏ సుధీర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కల్పిస్తూ పొదుపు సంస్కృతిని పెంపొందించేందుకు ఎఫ్.ఎల్.సి.ఆర్.పి లు కృషి చేయాలని సూచించారు. కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి పొదుపు ఎంతో అవసరమని, ప్రతి గ్రామంలో ప్రజలకు ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించాలని కోరారు. కింగ్ స్టన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ అనంతరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామీణ ప్రజలు ఆర్థికంగా బలపడినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎఫ్.ఎల్.సి.ఆర్.పి లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామాల్లో ఆర్థిక చైతన్యం తీసుకురావాలని సూచించారు. కింగ్ స్టన్ బీఈడీ కళాశాల సీనియర్ ఫ్యాకల్టీ వి. మహేందర్ మాట్లాడుతూ, నేటి కాలంలో ఆర్థిక అక్షరాస్యతతో పాటు సైబర్ భద్రతపై అవగాహన కూడా అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో ఓటీపీ, ఎటిఎం, పిన్, యూపీఐ, పిన్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. మోసపూరిత ఫోన్ కాల్స్, లింకులు, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ లిటరసీ ప్రాముఖ్యతను వివరిస్తూ, డబ్బును ఎలా సంపాదించాలి, ఎలా ఖర్చు చేయాలి, ఎలా పొదుపు చేయాలి, ఎలా పెట్టుబడి పెట్టాలి, ఎలా సురక్షితంగా వినియోగించాలి అనే అంశాలపై ప్రతి ఒక్కరికీ సరైన అవగాహన అవసరమని తెలిపారు. ఆదాయం వచ్చిన వెంటనే కొంత మొత్తాన్ని తప్పనిసరిగా




పొదుపు చేయడం, ప్రతి నెల ఆదాయం – వ్యయాల వివరాలతో బడ్జెట్ రూపొందించుకోవడం వల్ల అనవసర ఖర్చులు తగ్గి పొదుపు పెరుగుతుందని వివరించారు. అలాగే స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు నిర్వహించే వారు ఆదాయం–వ్యయాల లెక్కలను క్రమం తప్పకుండా నమోదు చేసి, లాభాల్లో కొంత భాగాన్ని తిరిగి వ్యాపారాభివృద్ధికి పెట్టుబడిగా పెట్టాలని సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే బ్యాంకు రుణాలు తీసుకుని, వాటిని సకాలంలో చెల్లించడం ద్వారా మంచి ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం విద్యాసాగర్, సంస్థ డైరెక్టర్ ఆర్. గేము నాయక్, సిబ్బంది నాగరాజు, నజీం అలీ, ప్రశాంత్, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## పాస్టర్ పై మహిళ ఫిర్యాదు..ప్రేమించి కాపురం చేసి ఇప్పుడు వద్దంటున్నాడు.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, ఏపీ డెస్క్:**
ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుని, ఆరేళ్లు కాపురం చేసిన తరవాత తనను వదిలించుకోవాలని చూస్తున్నాడంటూ ఓ మహిళ చర్చి పాస్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన అమలాపురంలో చోటు చేసుకుంది. అమలాపురానికి చెందిన చర్చి పాస్టర్ సురేష్ బాబు తనను మోసం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2021 నుండి తనకు పాస్టర్ తో పరిచయం ఉందని తెలిపింది. పాస్టర్ తో పెళ్లి జరగకముందే తనకు వేరే వ్యక్తితో పెళ్లై పిల్లలు ఉన్నారని చెప్పింది. అయినప్పటికీ నీకు తోడు ఉంటాను అంటూ నమ్మించి వాళ్ల కుటుంబానికి తెలియకుండా సీక్రెట్ గా పెళ్లి చేసుకున్నాడని తెలిపింది.ఆ తరవాత వాళ్ల వదినకు విషయం తెలిసి తనకు ఫోన్లు చేసి వేధించడం మొదలుపెట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. తనతో పెళ్లి జరిగిన విషయం పాస్టర్ తల్లి, అక్కకు కూడా తెలిసిందని, వాళ్లు కూడా తనతో మాట్లాడారని చెప్పింది. వాళ్ల వదిన మాత్రమే తనను వ్యతిరేకిస్తుందని బాధితురాలు ఆరోపించింది. అతడితో ఆమెకు ఎఫైర్ ఉందని చెబుతోంది. తనకు న్యాయం చేయాలని తన భర్త తనకు కావాలని చెప్పింది. ఇంట్లో వాళ్లు ఒప్పుకోకపోతే కుటుంబాన్ని వదిలేసి వస్తానని చెప్పాడని ఇప్పుడు ఇలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. పోలీసులే తనకు న్యాయం చేయాలని కోరింది.

హైదరాబాద్ పల్స్

# భారత్ ముందున్న అసలు సవాలేంటి?..ఇథనాల్ లేదా ఈవీలు.!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, సెంట్రల్ డెస్క్ :

భారతదేశ రవాణా రంగం ప్రస్తుతం ఒక చారిత్రక పరివర్తన దశను ఎదుర్కొంటోంది. కాలుష్య రహిత భవిష్యత్తు వైపు సాగుతున్న ప్రయాణంలో భారత్ ఒకేసారి రెండు భిన్నమైన వ్యూహాలను అమలు చేస్తోంది. ఇందులో మొదటిది 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20 ఇంధనం) కాగా, రెండోది బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు. కేంద్ర ప్రభుత్వం ఈ రెండు ప్రతిపాదనలను కేవలం ఏదో ఒకటి ఎంచుకునే అంశంగా కాకుండా, దేశ ప్రయోజనాల దృష్ట్యా పరస్పరం సమతుల్యం చేస్తూ ముందుకు తీసుకువెళ్తోంది.

**ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20):**
తక్కువ కాలంలోనే దేశ ఇంధన భద్రతను సాధించడానికి, దిగుమతుల భారాన్ని తగ్గించుకోవడానికి ఈ20 బాగా ఉపయోగపడింది. ఈ స్వదేశీ ఇథనాల్ బ్లెండింగ్ వల్ల దాదాపు రూ. 1.4 లక్షల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. చెరకు, మొక్కజొన్న పండించే రైతులకు ఇది పెద్ద వరంగా మారింది. అయితే, సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే ఈ20 వల్ల మైలేజీ దాదాపు 3 నుంచి 6 శాతం తగ్గుతుంది. అంతేకాకుండా, 2023 ఏప్రిల్ లోపు తయారైన పాత వాహనాల కారు, బైక్ ఇంజన్లు దీనివల్ల త్వరగా పాడయ్యే ముప్పు ఉంది.




**విద్యుత్ వాహనాలు:**
దీర్ఘకాలిక పర్యావరణ లక్ష్యాల సాధనకు ఎలక్ట్రిక్ వాహనాలను కేంద్ర ప్రభుత్వం భారీగా ప్రోత్సహిస్తోంది. పీఎం ఇ–డ్రైవ్ మరియు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల వంటి పథకాలతో పాటు ఈవీల పై జీఎస్టీని కేవలం 5 శాతానికి తగ్గించింది. అయినప్పటికీ, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన అత్యంత కీలకమైన ఖనిజాల కోసం ఇతర దేశాల పైనే భారత్ ఆధారపడాల్సి వస్తోంది. దీనికి తోడు, పట్టణ ప్రాంతాలు దాటితే సరైన ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల సుదూర ప్రయాణాలు చేసే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**కేంద్రం ప్లాన్ ఇదే..**
ఆర్థిక మరియు రవాణా మంత్రిత్వ శాఖల నివేదికల ప్రకారం, దేశంలో పెట్రోల్ వాడకం 2032 నాటికి అత్యున్నత స్థాయికి చేరుకుని, ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం అవసరానికి మించి ఇథనాల్ పరిశ్రమలపై పెట్టుబడులు పెడితే భవిష్యత్తులో అవి నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే, తక్షణ ఉపశమనం కోసం ప్రస్తుత ఇంధన వాహనాలకు ఈ20ని వంతెనలాగా ఉపయోగిస్తూనే, భవిష్యత్ అవసరాల కోసం ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను మరియు బ్యాటరీ తయారీని దేశీయంగా పటిష్టం చేసుకోవడం అత్యుత్తమ మార్గంగా నిలుస్తుంది.

# దేశంలో 'ఈ-25 పెట్రోల్' లాంచ్ వార్తలు.. తీవ్రంగా ఖండించిన కేంద్రం.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, సెంట్రల్ డెస్క్ :**
దేశవ్యాప్తంగా 25 శాతం ఇథనాల్ కలిపిన 'ఈ-25' పెట్రోల్‌ను మార్కెట్లోకి తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారంటూ మీడియాలో వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఖండించింది. అలాంటి ప్రచారాలు ముమ్మాటికీ అబద్ధమని అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో 20 శాతం ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ విజయవంతంగా అమలువుతున్న వేళ అదే లక్ష్యాన్నే మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందని తెలిపింది. కానీ, అంతకు మించి ఈ-25 పెట్రోల్‌ను ప్రవేశపెట్టే ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలోనే లేదని సంబంధిత మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.కాగా, గత రెండు, మూడు రోజుల నుంచి జాతీయ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల్లో, త్వరలోనే దేశంలో వాహనాల కోసం ఈ-25 పెట్రోల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నారని ప్రచారం ఊపందుకుంది. దీంతో ఇంధన ధరలు, వాహనాల ఇంజన్ సామర్థ్యంలో మార్పులు వస్తాయంటూ కథనాలు ప్రసారం అయ్యాయి. తాజాగా ఈ ప్రచారంపై పెట్రోలియం శాఖ స్పందిస్తూ.. ప్రజలు, వాహనదారులు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని, ఒకవేళ ఏదైనా ఉంటే సంబంధిత మంత్రిత్వ శాఖనే ప్రకటన విడుదల చేస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఆదోనిలో ఘోరం: పవిత్ర శివాలయం దీపంతో సిగరెట్ వెలిగించిన యువకుడు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, ఏపీ డెస్క్:**
హిందువుల అత్యంత పవిత్రమైన పుణ్య క్షేత్రాలలో ఒకటైన శివాలయం వద్ద కొందరు యువకులు చేసిన అపచారం ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. కర్నూలు జిల్లా ఆదోని పరిధిలోని వీరుపాపురం ప్రాంతానికి చెందిన వడ్డే ఈరన్న అనే యువకుడు ఒక శివాలయం వద్దకు వెళ్లి, అక్కడ భక్తిశ్రద్ధలతో వెలిగించిన పవిత్ర దీపం నుంచి సిగరెట్ వెలిగించి అత్యంత అసభ్యకరంగా, అమర్యాదగా ప్రవర్తించాడు.

**వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టులు..**
మరింత దారుణమైన విషయం ఏమిటంటే.. సదరు యువకుడు చేస్తున్న ఈ అపచారాన్ని, మూర్ఖత్వాన్ని అడ్డుకోవాల్సిన అతని సహచరులు (స్నేహితులు) దానిని సరదాగా భావించి వీడియో తీశారు. అనంతరం ఆ వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అప్‌లోడ్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఈ ఉదంతం చూసి తీవ్ర ఆగ్రహానికి గురైన హిందూ భక్తులు, నెటిజన్లు సదరు వ్యక్తితో పాటు అతనికి సహకరించిన స్నేహితులపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను ట్యాగ్ చేస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. కాగా, తీవ్ర సంచలనం సృష్టిస్తున్న ఈ వైరల్ వీడియోపై, మతపరమైన సెంటిమెంట్లను దెబ్బతీసిన ఈ ఘటనపై ఏపీ పోలీసులు ఏ విధంగా స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# పాకిస్థాన్‌లో మరో ఉగ్రదాడి.. తొమ్మిది మంది పోలీసులు మృతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07 :**
పాకిస్తాన్ దేశంలో రోజుకో ఉగ్రదాడి జరుగుతోంది. దీంతో అక్కడి సాధారణ ప్రజలు, ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. అయితే లేటెస్ట్ గా పాకిస్తాన్ లోని బలూచిస్తాన్ లో పోలీసులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో చెక్ పోస్ట్ పై దాడి జరిగింది. ఈ సంఘటనలో ఏకంగా తొమ్మిది మంది పోలీసులు మృతి చెందారు. చాలా మంది అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. మరో 8 మంది పోలీసులను కిడ్నాప్ చేశారట ముష్కరులు. అయితే వారిని భద్రత దళాలు చాలా చాకచక్యంతో కాపాడినట్లు అధికారులు వెల్లడించారు. ఇది బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇటీవల జవాన్లపై ఆత్మహత్య దాడి కూడా బలూచ్ లిబరేషన్ ఆర్మీ జరిపిన సంగతి తెలిసిందే.

# ప్రకృతిని పూజించే లంబాడీల తొలి పండుగ సీత్లా

**బంచరాయితండలో అంగరంగ వైభవంగా వేడుకలు.**

**వర్షాలు సమృద్ధిగా కురవాలని.. పంటలు పుష్కలంగా పండాలని సీతా భవానికి ప్రత్యేక పూజలు.**

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సీత్లా పండుగ నిర్వహణ**

**బంజారా ముద్దుబిడ్డ బానోత్ దేవేందర్ నాయక్**

**హైదరాబాద్ పల్స్, జూలై 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
కురవి మండలం బంచరాయితండ గ్రామంలో గిరిజన లంబాడీల తొలి సాంప్రదాయ పండుగ అయిన సీత్లా (సీతా భవాని) పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్, ఉప సర్పంచ్ భక్యా కల్పన భరత్, మాజీ సర్పంచ్ పున్నం నాయక్, కాంగ్రెస్ నాయకులు రంజిత్ నాయక్, దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... ప్రతి ఏడాది పెద్దపుష్య కార్తెలో ఈ పండుగను జరుపుకోవడం లంబాడీల చిరకాల ఆనవాయితీ అని తెలిపారు. గిరిజన సంప్రదాయం ప్రకారం తొలకరి విత్తనాలు వేసిన అనంతరం సీతా భవానిని పూజించడం ద్వారా మంచి వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని ప్రార్థిస్తారని వివరించారు. పండుగలో భాగంగా గొర్రెలు, మేకలను అమ్మవారికి సమర్పించి, నవధాన్యాలను పశువులపై చల్లి వాటిని దాటించే ప్రత్యేక ఆచారాన్ని నిర్వహించారు. దీనినే "దాటుడు పండుగ"గా పిలుస్తారని తెలిపారు. ఈ ఆచారం ద్వారా పశువులు ఏడాది పొడవునా రోగాల బారిన పడకుండా ఉంటాయని, పంటలు అధిక దిగుబడిని ఇస్తాయని విశ్వసిస్తారు. సీత్లా పండుగ సందర్భంగా సీతా భవానితో పాటు మేరామా, తుల్జా, కేంకాళీ, హింగళ, ద్వాలంగర్, మంత్రాళ్ అనే ఏడుగురు దేవతలను ప్రతిష్ఠించి, వారి తమ్ముడు లుంకడియాను ఎదురుగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంతో తయారు చేసిన లాప్సి (తీయన్నం), నవధాన్యాలు, వ్యవసాయ భూముల్లో పండించిన ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి, ఎండుమిర్చి తదితర నైవేద్యాలను సమర్పించారు. లంబాడీ మహిళలు తమ సంప్రదాయ వస్త్రధారణ పులియా గోన్ను ధరించి పూజల్లో పాల్గొన్నారు. తండాకు చెందిన పూజారి



ఉదయం నుంచి పండుగ ముగిసే వరకు ఉపవాస దీక్షతో అమ్మవారికి సేవలందించారు. బలి అనంతరం సమర్పించిన నైవేద్యాన్ని తండా ప్రజలు తమ వ్యవసాయ పొలాల్లో చల్లి, పంటలు రోగాల బారిన పడకుండా ఉండాలని, అధిక దిగుబడులు రావాలని ప్రార్థించారు. గిరిజనుల ప్రకృతి ఆరాధన, వ్యవసాయ సంస్కృతి, పశుసంపద పరిరక్షణకు ప్రతీకగా సీత్లా పండుగ నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాదు మాలు సాదు, సీతారాం సాదు, బిచ్చ సాదు, తండా నాయకులు బానోత్ రామారావు, సూర్య, తేజ్యా, చందు, వీరు, కృష్ణ, గోపా, సేటియా, రమేష్, బిక్కు, దేవుల, బద్రు, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్‌పూర్ గ్రామంలో "నేను సైతం" కార్యక్రమం సందర్భంగా 16 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు








హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని గోవింద్‌పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా (3) లక్షల రూపాయలు వ్యయంతో 16 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఆధునిక భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎస్‌డీపీఓ సైదా మరియు జహీరాబాద్ టౌన్ సర్కిల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శివలింగం హాజరై సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల యంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెంపొందుతుందని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ తమ గ్రామాలను సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు."నేను సైతం" కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో భద్రతా చర్యలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్ కుమార్, గోవింద్‌పూర్ గ్రామ సర్పంచ్ కవిత వెంకట్, మాజీ సర్పంచ్ తాజుద్దీన్ రాజు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. మరియు ద్విచక్ర వాహనదారులకు (30) హెల్మెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా గోవింద్పూర్ గ్రామంలో డిఎస్పి, సీఐ, మరియు ఎస్ఐ, మొక్కలను నాటడం జరిగింది. పై కార్యక్రమంను పురస్కరించుకొని డీఎస్పీ, సీఐ గ్రామా సర్పంచ్ కవిత వెంకట్ ని అభినందించడం జరిగింది.

# ఓవైసీ బ్రదర్స్ అక్రమ కట్టడాలు హైడ్రాకు కనిపించడం లేదా..? : ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, తెలంగాణ బ్యూరో:**
రాష్ట్రంలో చెరువుల పరిరక్షణ పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న హైడ్రా .. ఓవైసీ బ్రదర్స్‌కు సంబంధించిన అక్రమ కట్టడాల వైపు ఎందుకు వెళ్లడం లేదని ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పేదల ఇంటిపైకి బుల్డోజర్స్‌ను పంపిస్తున్న రేవంత్ సర్కార్‌కు ఓవైసీ బ్రదర్స్ అక్రమ కట్టడాలు కనిపించడ లేదా..? పేదలకు వర్తిస్తున్న రూల్స్, రాజ్యాంగం.. ఓవైసీ బ్రదర్స్‌కు ఎందుకు వర్తించడం లేదని నిలదీశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డిపై రాకేష్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఒకటి కూల్చితే వంద కడతామంటూ అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం.. వంద కాకపోతే వెయ్యి కట్టుకో.. కానీ చెరువులను కబ్జా చేసి మాత్రం కట్టొద్దు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే.. సల్కమ్ చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీపైన తక్షణమే చర్యలు తీసుకోవాలి.. ఓవైసీ కాలేజీని చెరువులోనే కట్టారా లేదా అనే విషయంపై ప్రభుత్వం తక్షణమే బహిరంగ ప్రకటన చేయాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

**హిట్లర్ రేవంత్ రెడ్డికి కనబడటం లేదా..?**
ప్రభుత్వ బుల్డోజర్లు కేవలం పేద ప్రజల ఇళ్లను కూల్చడానికే పరిమితమయ్యాయి. పేదలను చూస్తేనే ప్రభుత్వానికి బుల్డోజర్లు గుర్తుకొస్తున్నాయా..? పేదల కన్నీళ్లు హిట్లర్ రేవంత్ రెడ్డికి కనబడటం లేదా..? ఓవైసీ సోదరులపై చర్యలు తీసుకోవద్దని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏమైనా ఆదేశించారా అని అని సీఎంను రాకేష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

**రంగనాథ్ ఆఫీసును ముట్టడిస్తాం..**
ఓవైసీ కాలేజీల లాంటి పెద్దల అక్రమ కట్టడాలను కూల్చకుండా.. కేవలం పేదల ఇళ్లను మాత్రమే కూల్చివేస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదు. పెద్ద ఎత్తున హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని



పైడి రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు.

**సర్ అంటే ఎంఐఎంకు ఎందుకంత భయం..?**
కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఎంఐఎం నేతలు అపోహలు సృష్టిస్తున్నారు. సర్ అంటే ఎంఐఎం నేతలకు ఎందుకంత భయం..? విదేశీ అక్రమ చొరబాటుదారుల ఓట్లను మజ్లిస్ పార్టీ స్వచ్ఛందంగా తొలగించాలి. చొరబాటుదారులకు వత్తాసు పలకడం మానుకోవాలి అని రాకేష్ రెడ్డి హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ పై బిఎల్ఓ, ఆర్పిలకు అవగాహన సమావేశం....

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు మంగళవారం రోజు ఎస్ఐఆర్ - ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, భువనగిరి కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్డిఓ ఎస్ఐఆర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత, ఓటరు జాబితా సవరణ విధానం, ప్రజలకు కల్పించవలసిన సేవల గురించి వివరంగా వివరించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ఫారం ఎలా నింపాలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరియు ఆర్పి లకు అవగాహన కల్పించారు. ప్రతి వార్డులో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా భువనగిరి






మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలని బిఎల్ఓ లకు మరియు మెప్మా ఆర్పి లకు, అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు సమావేశం అనంతరం భువనగిరి మాజీ శాసనసభ్యులు కొమ్మిడి నరసింహా రెడ్డి మరణించిన నేపథ్యంలో పురపాలక సంఘ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంఆర్ఓ జగన్ మున్సిపల్ కమిషనర్, చంద్ర ప్రకష్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ పోతాం శెట్టి మంజుల, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు మున్సిపల్ కౌన్సిలర్లు, కోప్షన్ సభ్యులు అధికారులు, బిఎల్ఓ లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# సింధూ జలాలను తీసుకొస్తాం.. పాకిస్థాన్ ఆర్మీ శపథం.. దేనికైనా సిద్ధమని ప్రకటన..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07 : భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లోని కీలక ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపి వాటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అలాగే పాకిస్థాన్ కు అత్యంత కీలకమైన సింధూ నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపివేసింది.సింధూ జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీ) ప్రకారం తమ దేశానికి దక్కాల్సిన చట్టబద్ధమైన నీటి వాటాను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ ఆర్మీ వెల్లడించింది. రావల్పిండిలోని సైనిక ప్రధాన కార్యాలయంలో పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ అధ్యక్షతన జరిగిన 276వ కార్ప్స్ కమాండర్ల సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలు, తమ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నీటి హక్కుల సాధనకు కట్టుబడి ఉన్నామని సైన్యం స్పష్టం చేసింది.గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ అనేక కఠిన చర్యలు తీసుకుంది.

ఇందులో భాగంగానే సింధూ జలాల పంపిణీ ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా పక్కన పెట్టడంతో ఇరు దేశాల మధ్య జల వివాదం మళ్లీ ముదిరింది. భారత్ తీసుకున్న ఈ ఆంక్షల నేపథ్యంలో పాక్ సైన్యం ఈ కీలక సమావేశాన్ని నిర్వహించడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



నీటి మళ్లింపును యుద్ధ చర్యగా ప్రకటన

సమావేశంలో ఏప్రిల్ 24, 2025న జరిగిన నేషనల్ సెక్యూరిటీ కమిటీ (ఎన్ఎస్సీ) సరిహద్దు నిర్దేశాలను ఆర్మీ కమాండర్లు పునరుద్ఘాటించారు. సింధు నది నీటిని ఆపడం లేదా మళ్లించడం వంటి ఏ చర్యలనైనా తమపై యుద్ధ ప్రకటనతో (యాక్ట్ ఆఫ్ వార్) సమానమని పాక్ జాతీయ భద్రతా కమిటీ భావిస్తోంది. ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలను విధిగా అమలు చేయాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సైనిక బలగాలకు పిలుపునిచ్చారు.ఈ భేటీలో కేవలం జల వివాదాలపైనే కాకుండా దేశ సరిహద్దుల్లో నెలకొన్న రక్షణ సన్నద్ధతపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అఫ్గానిస్తాన్ లోని తాలిబన్ల నియంత్రణలో ఉన్న ప్రాంతాల నుంచి పాకిస్థాన్ లోపలికి జరుగుతున్న ఉగ్ర దాడులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదాన్ని అణచివేసేందుకు 'ఆపరేషన్ గజబ్–లిల్–హక్' కింద నిఘా వర్గాల సమాచారంతో దాడులను మరింత ఉధృతం చేస్తామని సైనిక వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కాశ్మీర్ ప్రజలకు తమ దౌత్య, రాజకీయ, నైతిక మద్దతు ఎల్లప్పుడూ కొనసాగుతుందని పాక్ ఆర్మీ పునరుద్ఘాటించింది. సంప్రదాయ సంక్షోభాలతో పాటు హైబ్రిడ్ ముప్పులను ఎదుర్కొనేందుకు దేశ రక్షణ దళాలు సిద్ధంగా ఉండాలని జనరల్ అసిమ్ మునీర్ ఆదేశించారు. జాతీయ ప్రయోజనాల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సమావేశం ద్వారా పాక్ సైన్యం స్పష్టమైన సంకేతాలు పంపింది.

# ఢిల్లీలో త్వరలోనే.. చెత్తతో నడిచే బస్సులు : నితిన్ గడ్కరీ

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, సెంట్రల్ డెస్క్: ఢిల్లీ లో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా హైడ్రోజన్ ఇంధన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే దేశంలోనే తొలిసారి హైడ్రోజన్‌తో నడిచే బస్సులు ఢిల్లీలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అందించిన రెండు హైడ్రోజన్ బస్సులు ఢిల్లీ వాసులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో పూర్తిగా హైడ్రోజన్‌తో నడిచే బస్సులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.ఢిల్లీలో బీజేపీ నిర్వహించిన యువజన సదస్సులో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. ఢిల్లీలోని బస్సులు త్వరలోనే హైడ్రోజన్‌ను ఇంధనంగా ఉపయోగించుకోవచ్చని ప్రకటించారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుకు అవసరమై హైడ్రోజన్‌ను వేరు చేసిన మున్సిపల్ వ్యర్థాల నుంచి ఉత్పత్తి చేయనున్నట్లు గడ్కరీ వివరించారు. "మున్సిపల్ వ్యర్థాలను వేరు చేసి బయోడైజెస్టర్ల ద్వారా హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తాం. భవిష్యత్తులో ఢిల్లీలోని బస్సులు దీనితోనే నడుస్తాయి" అని కేంద్ర మంత్రి తెలిపారు.

**ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంలోనూ..**

ఈ ప్రాజెక్టు వల్ల దేశ రాజధానిలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటికే ఢిల్లీలోని ల్యాండ్‌ఫిల్ సైట్ల నుంచి సేకరించిన సుమారు 8 మిలియన్ టన్నుల వ్యర్థాలను ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంలో ఉపయోగించినట్లు మంత్రి వెల్లడించారు.

**వ్యర్థాల నిర్వహణతో ఆదాయం:**




వ్యర్థాల నిర్వహణ ద్వారా భారీగా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తన పార్లమెంటరీ నియోజకవర్గంలోని (నాగ్‌పూర్) మున్సిపల్ కార్పొరేషన్.. శుద్ధి చేసిన మురుగు నీటిని విక్రయించడం ద్వారా ఏటా దాదాపు రూ. 325 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోందని నితిన్ గడ్కరీ వెల్లడించారు

# తెలంగాణలోని పేదలకు కేంద్రం భారీ శుభవార్త..

## వారికి ఇక లైఫ్ టైమ్ సెటిల్ మెంట్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, తెలంగాణ బ్యూరో:**
ఇళ్లు అనేది లక్షలాదిమంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఓ ఎమోషన్.. సొంతిళ్లు కట్టుకోవడం ఓ కలగా పెట్టుకుంటారు. రూపాయి రూపాయి పోగేసి ఇళ్లు కట్టుకోవడమే వారి జీవితాశయంగా ఉంటారు. ఇప్పటికీ సొంతిళ్లు లేని పేద, మధ్య తరగతి కుటుంబాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. దాంతో అటు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పేరుతో పేదలకు ఇళ్లు కట్టిస్తోంది. అలాగే కేంద్రం తీసుకొచ్చిన ప్రధనమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూడా రాష్ట్రంలోని పేదలకు సొంతింటి కల నెరవేరుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణలోని పేద, మధ్య తరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త ప్రకటించింది. అదేంటి అంటే..? ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై)– పట్టణ 2.0 పథకం కింద తెలంగాణకు మరో 8,338 ఇళ్లు కేటాయించింది కేంద్ర ప్రభుత్వం.ఇటీవల కేంద్ర గృహ నిర్మాణ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 125 కోట్ల ఆర్థిక సాయం అందించనుంది. ఈ మొత్తంలో తొలి విడతలో భాగంగా రూ. 50 కోట్లను రాష్ట్రానికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు ఈ ఏడాది సెప్టెంబర్ 30 లోపు కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత జరిగే పనులకు సాయం ఉండదని పేర్కొంది. ఇక గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం 4.30 లక్షల ఇళ్లను కేటాయించినట్లు పేర్కొన్న విషయం తెలిసిందే.ఇక ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం సొంతిళ్లు



నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందిస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబం కేంద్ర ప్రభుత్వం అందించే ఈ సాయం పొందొచ్చు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకునేవారికి ప్రభుత్వం 1.20 లక్షల రూపాయలు సాయం అందిస్తుంది. అలాగే పట్టణాల్లో నివసించే వారికి 1.50 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తోంది. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులను భరిస్తుంటాయి

# కొమ్మిడి నర్సింహారెడ్డి మరణవార్త ఎంతో బాధాకరం : బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొమ్మిడి నర్సింహారెడ్డి మరణవార్త ఎంతో బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా సేవనే జీవిత ధ్యేయంగా మలచుకున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. నిరాడంబరత, నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావంతో సాగిన ఆయన ప్రజా జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని. కొమ్మిడి నర్సింహారెడ్డి మరణం తెలంగాణకు, ప్రజా జీవితానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాననీ అన్నారు



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం....

**సామాజిక ఉద్యమాలకు నిలయం ఎమ్మార్పియస్ - మాదిగ దండోరా**

**మాదిగ సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా లు ఆవిష్కరణ చేయడం జరిగింది. పండ్లు, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ, భారత దేశ చరిత్రలో 32 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని తెలుగు నేల మీద ఈదుముడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది. 32 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం నింపి ఆత్మగౌరవానికి నాంది పలికిందని మాదిగ మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమమని అన్నారు.ఎక్కడైతే మాదిగల అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో ఎక్కడైతే ఆత్మగౌరం కోల్పోయారో కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని హక్కుల్ని మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపిన నేత మంద కృష్ణ మాదిగ అని అన్నారు.మానవత దృక్పథంతో మానవత వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం అని ఎస్సీ వర్గీకరణ సాధించి వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మహోన్నత నేత మంద కృష్ణ మాదిగ అని అన్నారు. సామాజిక న్యాయమే మా గమ్యస్థానం రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఎం.ఎస్.పిజిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, గట్టు రాములు మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, గురుకు యాదగిరి మాదిగ, ఇంజమూరి నర్సింహ్మా మాదిగ, మంద చంద్రయ్య మాదిగ, గట్టు శరత్ మాదిగ, కనుకుంట్ల మహేష్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్, గడ్డమీది వెంకటేష్ గౌడ్, మందుల శ్రీధర్, మాస్, ఎలాగందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా షూస్, సాక్స్ పంపిణీ చేసిన కౌన్సిలర్ సోని యిర్మీయా





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 07, జహీరాబాద్:**
రామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కౌన్సిలర్ సోని యిర్మీయా ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచితంగా స్కూల్ షూస్, సాక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సోని యిర్మీయా మాట్లాడుతూ, "రామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి మా వంతు సహాయంగా ఉచితంగా షూస్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. ఈ చిన్న ప్రోత్సాహంతో పిల్లల కళ్ళలో ఆనందం వర్ణించలేనిది. ఈ విధంగా ప్రోత్సహిస్తే వారు చదువుపై ఆసక్తి పెంచుకొని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశం ఉంటుంది" అన్నారు."ఇక ముందు కూడా ఈ పాఠశాల విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందిస్తాము. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య లభిస్తుంది. కావున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి" అని కోరారు.పాఠశాలలో చదువుతున్న 100 మంది బాలురు, బాలికలకు ఉచితంగా షూస్, సాక్స్ అందజేశారు. కొత్త షూస్ వేసుకున్న పిల్లల ముఖాల్లో కనిపించిన సంతోషం సంతృప్తినిచ్చింది. "రామ్‌నగర్ ప్రాథమిక పాఠశాల అంటే మనందరి ఇల్లు. ఈ ఇంట్లో ఒక్క బిడ్డ కూడా వట్టి కాళ్లతో ఉండకూడదు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులందరూ బాగా చదివి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి" అని అన్నారు.విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాలలో ఎలాంటి ఇబ్బంది కలిగినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పిల్లలకు ప్రోత్సాహకరంగా నిలుస్తున్న కౌన్సిలర్ సోని యిర్మీయాను ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, వార్డు సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోని యిర్మీయాతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణ, అరుణ, ఎం ఐ ఎం నాయకులు రఫీ, ఫయ్యాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.